వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శనివారం 27 జూన్, 2026

## శ్రీశైల అంకాళమ్మ గ్రామ దేవతకు విశేష పూజలు



శ్రీశైలం జూన్ 26 వార్త సాక్ష్యం

శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అంకాళమ్మ దేవతకు శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను ఆలయ పురోహితులు నిర్వహించారు ప్రతీ శుక్రవారం అంకాళమ్మ గ్రామ దేవతకు దేవస్థానం ఆధ్వర్యంలో ఈ విశేష పూజలు నిర్వహిస్తారు ఇందులో భాగంగానే ముందుగా గ్రామదేవత కు అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమా ర్చనలు జరిపిస్తారు. శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది ముందుగా మహాగణపతిపూజ నిర్వహించి ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ :ఏ ఐ కె ఎస్



ఆత్మకూరు జూన్ 26 వార్త సాక్ష్యం

ఏలూరులో జులై 3,4,5,తేదీలలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, ఆత్మకూరు రైతు భరోసా కేంద్రం మాజీ చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషాలు కోరారు. శుక్రవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌లో రైతు సేవా సంఘం ఆఫీస్ దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలలో వ్యవసాయ పారిశ్రామిక ఉపాధి రంగాలను కాపాడుకునేందుకు తరుగు నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.రైతాంగానికి వ్యతిరేకంగా పార్లమెంటులో చేసిన చట్టాలపై పోరాటానికి సిద్ధం కావాలని రైతులని కోరారు.ఏపీ రైతు సంఘం 23 వారాష్ట్ర మహాసభలు ఏలూరు లోజులై 3.4.5 తేదీలలో జరుగుతున్నాయి.ఈ మహాసభలలో రైతులకు వ్యతిరేకమైన విత్తన చట్టం నూతన ఎరువుల పాలసీ నూతన విద్యుత్ చట్టం అనేక చట్టాలను పార్లమెంటులో రైతాంగానికి వ్యతిరేకమైనటువంటి బిల్లులను ఆమోదింప చేసుకున్నారు అంతేకాకుండా రైతులకు వ్యతిరేకమైన అమెరికా. భారత స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని.అన్ని రకాల పంటలు మొక్కజొన్న గోధుమ పండ్ల తోటల పత్తి పొగాకు పాలు ఉత్పత్తులుగిట్టుబాటు ధరలు కల్పించాలని పెంచిన ఎరువులు ధరలు తగ్గించాలని రాష్ట్ర మహాసభలలో చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పాల శివుడు, బైరాపురం అక్బరుద్దీన్, నబీసా, సామేలు,తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో కొనసాగుతున్న శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపు ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

- న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు
- శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపు బాధితుల రిలే నిరాహార దీక్షలు 93వ రోజు
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చేరేలా సంతకాల సేకరణ
- జీవో నెం.98 ప్రకారం బాధితులకు ఉద్యోగాలు కల్పించాలి
- ప్రభుత్వానికి గుజ్జుల గౌరీశ్వర నాయుడు, విజ్ఞప్తి



నందికొట్కూరు జూన్ 26 వార్త సాక్ష్యం

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులై, జీవో నెం.98 ప్రకారం ఉద్యోగ నియామకాల కోసం పోరాడుతున్న నీటిముంపు బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 93వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు బాధితులకు తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా మద్దతు సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, దశాబ్దాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్న నీటిముంపు బాధితుల సమస్యను ప్రభుత్వం అత్యంత మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. జీవో నెం.98 ప్రకారం అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఉద్యోగాలు కల్పించి, వారి కుటుంబాలకు శాశ్వత భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత 93 రోజులుగా ఎండనక, వాననక నిరంతర దీక్షలు కొనసాగిస్తున్న బాధితుల ఆవేదన, ఆక్రోశం, బాధలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గుర్తించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారి దీక్షలను విరమింపజేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీ.పీ.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే స్పందించాలని తెలిపారు. నీటిముంపు బాధితుల న్యాయమైన డిమాండ్ల పై ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. లేకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతమయ్యే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ప్రభుత్వాన్ని ఘాటుగా హెచ్చరించారు. అలాగే, జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించి, జీవో నెం.98 అమలుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవో నెం.98 శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు జయన్న, బి నాగేంద్ర, మహిళా నాయకులు, మహిళా నిరుద్యోగ బాధితులు, సీ.పీ.ఐ ఎం.(యం.ఎల్.) లిబరేషన్ పార్టీ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి కాటేపోగు సామన్న, జూపాడుబంగ్లా కార్యదర్శి శ్రీరాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## శ్రీపతిరావు పేట గ్రామంలో.. దళితుల స్మశాన వాటికకు బ్రిడ్జి నిర్మాణం పనులు

- దాతల సహకారంతో 100 సంవత్సరాల కళ నెరవేరింది
- తండ్రి ఆశయం కోసం గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న మాజీ ఎంపీపీ స్వర్గీయ మహేశ్వరయ్య కుటుంబ సభ్యులు
- స్మశాన వాటిక బ్రిడ్జి నిర్మాణం కోసం రూ“ 50 వేలు విరాళం
- డాక్టర్ తేజశ్రీ, జయప్రకాష్
- దళితుల అభ్యున్నతి కోసం అన్ని విధాలుగా పాటుపడతా
- శ్రీపతిరావుపేట మాజీ సర్పంచ్ పొందుగుల వాణి రెడ్డి, ఆమె భర్త పుల్లారెడ్డి
- గ్రామ ప్రజల సేవ కోసం ముందుంటాం
- డాక్టర్ భార్గవి రెడ్డి, డాక్టర్ భవ్యశ్రీ రెడ్డి, ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



ఆత్మకూరు జూన్ 26 వార్త సాక్ష్యం

మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో దళిత కాలనీలో స్మశాన వాటికకు సరైన మౌలిక వసతులు లేక ఆ కాలనీ ప్రజలు ఏదైనా మృతదేహం స్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే వర్షాకాలంలో ఎన్నో ఇబ్బందులు పడక తప్పడం లేదు ముఖ్యంగా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ గ్రామ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ఎన్నో సంవత్సరాల నుంచి దళిత కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం గ్రామంలోని స్మశాన వాటికకు బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు ముందుకు వచ్చారు స్వర్గీయ మాజీ మండల ఎంపీపీ మహేశ్వరయ్య కూతురు డాక్టర్ తేజశ్రీ, ఆయన కుమారుడు జయ ప్రకాష్ ఆధ్వర్యంలో రూ“ 50 వేల రూపాయలు తండ్రి జ్ఞాపకార్థం కోసం దళితుల స్మశాన వాటిక బ్రిడ్జి నిర్మాణం పనులకు విరాళం అందజేశారు వీరితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ పొందుగుల వాణి రెడ్డి ఆమె భర్త పుల్లారెడ్డి, ఆమె కూతురులు, డాక్టర్ భార్గవి రెడ్డి, డాక్టర్ భవ్యశ్రీ రెడ్డిలు దళిత స్మశాన వాటికకు బ్రిడ్జి నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ పొదుగుల వాణి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అభివృద్ధి సంక్షేమం చేపట్టాలనే లక్ష్యంతో ప్రజాసేవ కోసం తమ కుటుంబం పాటుపడుతుందని అన్నారు 100 సంవత్సరాల నుంచి దళితులు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యను పరిష్కరించడం ఎంతో అభినందదాయకమని కొనియాడారు గ్రామంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే విధంగా గ్రామ సేవ కోసం తమ కుటుంబం ముందుంటుందని వివరించారు అనంతరం మాజీ ఎంపీపీ స్వర్గీయ మహేశ్వరయ్య కూతురు డాక్టర్ తేజశ్రీ, ఆయన కుమారుడు జయప్రకాష్ లు మాట్లాడుతూ మా తండ్రిగారి జ్ఞాపకార్థం కోసం దళితుల స్మశాన వాటిక బ్రిడ్జి నిర్మాణం కోసం తమకు తోచినంత సహాయం అందించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని కొనియాడారు ఆత్మకూరు మండలంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు మా తండ్రి గారు అందించిన వైద్య సేవల్ని నేటికీ అలాగే కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి గ్రామాల ప్రజల సేవ కోసం మా కుటుంబం ముందు ఉంటుందని తెలియజేశారు ఇంత



గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన దళిత కుటుంబాల నుంచి దాతలకు పూలమాలలతో శాలువులతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మురహరి చంటన్న, వి . భుజంగల్, వి . చిన్నదానమయ్య వి . సుధాకర్ వి . రక్షకుడు, మురహరి శేషన్న, వేల్పుల వెంకటరమణ, మురహరి రాజేంద్ర వేల్పుల ప్రేమ్ కుమార్ సత్తెనపల్లి అర్జున్ పొందుగుల గోపాల్ రెడ్డి, చిట్యాల పుల్లారెడ్డి, సోంపల్లి ధనంజయుడు తదితరులు పాల్గొన్నారు

## పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేయాలి: సిపిఎం

ఆత్మకూరు జూన్ 26 వార్త సాక్ష్యం

పట్టణంలో రోజు రోజు కు పెరుగుతున్న కాలనీల కనుగుణంగా పట్టణ సమగ్ర అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్ర 2వ రోజు పట్టణంలోని సంగమేశ్వరం సర్కిల్లో ప్రారంభమై వెంగల్ రెడ్డి నగర్, అర్బన్ కాలనీ, వీరభద్ర ఏరియా, అప్పల రావు మడిగల మీదుగా తిక్కయ్య స్వామి దర్గా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణం మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీ నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన పట్టణ ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. చిన్నపాటి వర్షాలకే పట్టణంలో ఏ వీధికి వెళ్ళినా చేపల చెరువులను తలపించే రోడ్లు కనిపిస్తున్నాయని, పారిశుద్ధ్యం లోపించి దోమలు వ్యాప్తి చెంది పట్టణ ప్రజలు విష జ్వరాలు అంటువ్యాధుల బారిన పడి వైద్యం కొరకు ప్రైవేట్ ఆస్పత్రులలో వేల రూపాయలు ఖర్చు చేసుకుంటూ పస్తులు ఉంటున్న కుటుంబాలు ఉన్నాయని, అలాగే మున్సిపల్ అధికారులు 365 రోజులు పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు వదలాల్సి ఉండగా 185రోజులు వదులుతు న్నారు. దాంట్లో కూడా ట్రాన్స్ఫారం కాలిపోయిందని పైపులైను పగిలిపోయాయని ఇతర సమస్యలు నెలకొన్నాయని ఒక 30, 40 రోజులు నీరు వదిలేటువంటి పరిస్థితి లేదు దీంతో ప్రజలు తాగడానికి వాడుకోడానికి కూడా ఐదు రూపాయలకు రెండు బిందెల చొప్పున కొనాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. నాన్ అమృత్ పథకం పేరుతో టౌన్ లో నాలుగు ట్యాంకులు నిర్మించి ప్రతి ఇంటికి కులాయి అందించే నేపథ్యంలో రూ.117 కోట్లతో శాంక్షన్ అయినా ఈ పథకం 9 సంవత్సరాలు దాటుతున్న పూర్తి కాకపోవడం దానితోడు దీన్ని ఎస్టిమేషన్ 117 కోట్ల నుంచి అదనంగా మరో 30 కోట్లు పెంచారు తప్ప ఆచరణలో పనులలో




అభివృద్ధి జరగడం లేదన్నారు. అలాగే పట్టణంలో కాలేజీ గ్రౌండ్లో వాకర్స్ కొరకు గ్రౌండ్ చుట్టూ సిమెంట్ వేసి వాకర్స్ కు సౌకర్యార్థం కల్పించాలని పట్టణంలో పార్కు ఏర్పాటు చేయడంలో మున్సిపల్ అధికారులను నిర్లక్ష్యం విడాలని, పట్టణంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెడుతూ చట్టాన్ని చేయాలని పట్టణంలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా అన్ని వీధులలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ మంచినీరు వీధిలైట్ల సౌకర్యం వెంటనే కల్పించాలని, సిమెంటు ఇనుము ఇసుక పెయింట్స్ రేట్స్ తగ్గించి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని కావున ఈ సంవత్సరం పరిష్కారం కొరకు ఈ పాదయాత్ర ముగింపు సందర్భంగా పట్టణంలో ప్రజలను సమీకరించి జూలై 2వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, వీరన్న,సద్దాం హుస్సేన్, నాయకులు పాల శివుడు, రమణ,మహమ్మద్, నూర్,గణపతి, రఫిక్, అస్లాం, దర్గయ్య, నల్లకాలువ భాష, పెద్ద మౌలాలి, చిన్న మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

